బీసీలు ఒక్కటైతేనే హక్కుల సాధన

రాష్ట్రంలో నెలరోజుల్లో కులగణన చేయొచ్చు • జూలూరు 'మావాటా మాకే'లో వక్తలు

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మా వాటా మాకే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

ఖైరతాబాద్, ఆగస్టు 6: బీసీలంతా ఒక్కటై పోరాడితనే తమ హక్కులు సాధించుకోగలరని, బీసీల్లో చైతన్యం తెచ్చి పాలకుల కండ్లు తెరిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ రాసిన 'మా వాటా మాకే' పుస్తకాన్ని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీ భావజాల వ్యాప్తికి 'మా వాటా మాకే' పుస్తకం స్ఫూర్తిని కలిగిస్తుందని కొనియాడారు. ఈ పుస్తకాన్ని వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. బీసీల ఆత్మను ఆవిష్కరించే పుస్తకాన్ని గౌరీశంకర్ రాశారని ప్రశంసించారు. బీసీ కులగణనకు ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ తమకు హామీ ఇచ్చారని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతుందని జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు. నిజానికి నెల రోజుల్లోనే కులగణన చేయించవచ్చని అభిప్రాయపడ్డారు. బీసీలంతా ఐక్యంగా పోరాడితనే హక్కులు సాధించుకోగలరని పిలుపునిచ్చారు. ముందు వివిధ పార్టీల్లో ఉన్న బీసీ నేతలంతా ఐక్యం కావాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. దేశంలో కులగణన జరిగితే సమాజం చీలిపోతుందంటున్న వారు.. వర్ణ వ్యవస్థతో ఎప్పుడో సమాజాన్ని చీల్చేశారని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై వర్తింపజేయలేదని, బీసీల పరిమితి గురించి మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్ అభిప్రాయపడ్డారు. జూలూరు రచన బీసీ ఉద్యమానికి దోహదపడుతుందని, ఇది కేవలం ఆలోచనాత్మకమే కాదని, రచయితలోని తపనకు, ఆత్మఘోషకు కూడా అద్దం పడుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు పేర్కొన్నారు. త్వరలోనే బీసీల మహా ఉద్యమాన్ని రుచిచూపిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. మిలియన్ మార్చ్, రైతుల ఉద్యమాల స్ఫూర్తిగా సెప్టెంబర్ 1 నుంచి ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని వెల్లడించారు. కులగణన చేయిస్తారా? లేక కుర్చీలు వదులుకుంటారో తేల్చుకోవాలని సవాల్ విసిరారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీసాగర్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రొఫెసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వందలాది కేంద్రాల్లో పుస్తకావిష్కరణ: జూలూరు

బీసీల ఐక్యత, రిజర్వేషన్లపై పల్లె నుంచి పార్లమెంట్ వరకు బీసీల వాటా గురించి 'మావాటా మాకే'లో రాశానని పుస్తక రచయిత జూలూరు గౌరీశంకర్ తెలిపారు. రాష్ట్రంలోని 400కు పైగా కేంద్రాల్లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం అరుదైన ఘటనగా అభివర్ణించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బీసీ కవులు, రచయితలు, కుల సంఘాల నేతలు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం బీసీ చైతన్యానికి నిదర్శనమని చెప్పారు. బీసీల చైతన్యానికి, ఐక్యతకు, స్థానిక సంస్థల్లో సమ వాటా అన్న డిమాండ్‌కు ఇది బలాన్ని చేకూరుస్తుందని జూలూరు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉద్యోగ జేఏసీ ఝలక్!

మొదటిపేజీ తరువాయి...

మూడు డీఏలు చెల్లిస్తం.. సకాలంలో డీఏలు ప్రకటించి బకాయిలు నేరుగా ఉద్యోగులకు చెల్లిస్తం.. 15 పనిదినాల్లో సప్లిమెంటరీ బిల్లులు చెల్లిస్తం.. సీపీఎస్‌ను రద్దుచేస్తం.. ఆరు నెలల్లో కొత్త పీఆర్సీ అమలు చేస్తమని అభయహస్తం మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు కొట్లాడాలె అని గతంలో రేవంత్‌రెడ్డే ఉద్యోగులకు పిలుపునిచ్చిండ్రు. ఆ మాటలనే స్ఫూర్తిగా తీసుకుని కొట్లాడేందుకు సిద్ధమైనం.'

సోమవారం జరిగిన ఎంప్లాయిస్ జేఏసీ ఆవిర్భావ సమావేశంలో ఉద్యోగ సంఘాల నేతల మాటలివి

ఈ మాటలను బట్టి చూస్తుంటే రేవంత్‌రెడ్డి సర్కారు తీరుపై ఉద్యోగులు ఎంతగా రగిలిపోతున్నారో అర్థంచేసుకోవచ్చు. క్షేత్రస్థాయి నుంచి ఒత్తిడి తీవ్రమవుతున్నదని, అందుకే తాము ఉద్యమబాట పట్టామని ఉద్యోగ సంఘాల నేతలే అంటున్నారంటే వారు సర్కారు తీరుపై ఎంత కోపంగా ఉన్నారో తెలుసుకోవచ్చు. అలవిగాని హామీలిచ్చి అమలుచేయలేక చేతులెత్తేసిన రేవంత్ సర్కారుపై రాష్ట్రంలోని ఉద్యోగులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఉద్యోగులను నాడు కేసీఆర్ ఆదరించిన తీరు, నేడు పట్టించుకోవడమే కాదు.. కనీసం కలిసేందుకూ సమయమివ్వని రేవంత్‌రెడ్డి సర్కారు వ్యవహారాన్ని ఉద్యోగులంతా పోల్చి చూసుకుంటున్నారు. ప్రజా ప్రభుత్వమంటే ఉద్యోగ సంఘాలను కలవకుండా ఉండటమేనా? అని ప్రశ్నిస్తున్నారు. మ్యానిఫెస్టోలో పెట్టి మోసం చేసిన తీరును సోషల్ మీడియా వేదికగా ఎండగడుతున్నారు. 'నా తలుపులు తెరిచే ఉంటాయి.. ఎప్పుడైనా నన్ను కలవొచ్చు' అని పలుమార్లు ప్రకటించిన రేవంత్‌రెడ్డి, తమను ఇంత వరకు కలవలేదని, సమస్యలపై చర్చించలేదని ఉద్యోగ సంఘాల నేతలే మండిపడుతున్నారు. ఓ సారి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఉద్యోగ సంఘాల నేతలకు ఆయన అపాయింట్‌మెంట్ దొరకలేదు. దీంతో రేవంత్ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చి వెనక్కి రావాల్సి వచ్చింది. సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీలు) రేవంత్ ఇంటి ముట్టడికి పిలుపునివ్వగా, టీచర్లంతా ఆయన ఇంటి ముందు పడిగాపులు పడాల్సి వచ్చింది. సీఎంను కలిసి వినతిపత్రం సమర్పిద్దామంటే ఆఖరుకు ఇంటిలోపలికి తీసుకెళ్లిన సెక్యూరిటీ సిబ్బంది సీఎం బిజీగా ఉన్నారని, కలవలేరని చెప్పడంతో చివరికి సీఎం వ్యక్తిగత కార్యదర్శికి టీచర్లంతా వినతిపత్రాన్ని సమర్పించాల్సి వచ్చింది. పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్ సందర్భంగా కొంత మంది టీచర్ల సంఘాల నేతలను ప్రభుత్వమే సీఎం ఇంటికి పిలిపించింది. కానీ సమస్యలపై చర్చించకుండా, వినతిపత్రాలు స్వీకరించకుండా సీఎంతో కేవలం ఫొటోలు తీయించి పంపించారు. వీటన్నింటినీ తలుచుకుని సంఘాల నేతలంతా కుతకుతలాడిపోతున్నారు. మొత్తంగా ఉద్యోగ సంఘాలు పోరాడానికి సిద్ధపడటం, రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నీ ఒక్కతాటిపైకి రావడం.. జేఏసీగా ఏర్పడటాన్ని రాష్ట్రంలోని ఉద్యోగులు స్వాగతిస్తున్నారు.

గతానికి ఇప్పటికి ఉద్యోగుల బేరీజు

ఉద్యోగులతో ఏ సర్కారు ఎలా వ్యవహరించిందన్న దానిపై రాష్ట్రంలోని ఉద్యోగులు బేరీజు వేసుకుంటున్నారు. నాడు కేసీఆర్ కల్పించిన సౌకర్యాలు, ఇప్పటి పరిస్థితులను పోల్చుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐఆర్, పీఆర్సీల కోసం ఉద్యోగులు ఆందోళన చేసిన రోజులున్నాయి. ఐదు రూపాయల డీఏ కోసం 56 రోజుల పాటు సమ్మె చేసిన సందర్భాలున్నాయి. కానీ ఉద్యోగుల పక్షాన ఉండే బీఆర్ఎస్ సర్కారు, అతి తక్కువ కాలంలోనే పీఆర్సీ కమిటీని నియమించింది. మెరుగైన ఫిట్‌మెంట్ వర్తింపజేసింది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 10వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటైంది. ఈ కమిషన్ కేవలం 28శాతం ఫిట్‌మెంట్ మాత్రమే సిఫారసు చేసింది. తర్వాత తెలంగాణ ఏర్పాటు, ఉద్యమ నేత కేసీఆర్ సీఎం కావడంతో పీఆర్సీ కమిషన్ సిఫారసులతో సంబంధం లేకుండా ఉద్యోగులు 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేస్తే అంతకంటే ఒకటి ఎక్కువ ఉండాలన్న సంకల్పంతో 2015లో 43శాతం ఫిట్‌మెంట్‌తో తెలంగాణ ఇంక్రిమెంట్‌ను ప్రకటించి ఉద్యోగుల్లో సంతోషం నింపారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఆర్ బిశ్వాల్ కమిటీ మొదటి పీఆర్సీ కాగా, తాజాగా శివశంకర్ అధ్యక్షతన ఏర్పాటైంది. సీఆర్ బిశ్వాల్ కమిటీ కేవలం 7.5శాతం ఫిట్‌మెంట్‌ను సిఫారసు చేస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం 30శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించింది. అంటే 22.5శాతం అధికంగా ఫిట్‌మెంట్ వర్తింపజేసింది. కరోనా కల్లోలం పీడించినా, ఆర్థికంగా వెలుసుబాటు లేకపోయినా ప్రభుత్వంపై ఏడాదికి రూ.12,595 కోట్ల అదనపు భారం పడినా ఉద్యోగులతో గల పేగుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ మొత్తాన్ని భరించేందుకు సిద్ధపడింది. ఇప్పుడున్న శివశంకర్ పీఆర్సీ కమిషన్ కూడా కేసీఆర్ సర్కారు నియమించిందే. ఈ కమిషన్ గడువు ఏప్రిల్ 2తో ముగియగా రేవంత్‌రెడ్డి సర్కారు కమిషన్ నివేదికను తెప్పించుకోలేక కమిషన్ గడువును ఆరు నెలలు పొడగించింది. వీటన్నింటిపైనా ఉద్యోగులు బేరీజు వేసుకుంటున్నారు.

ఉద్యోగుల భవిష్యత్తు కార్యాచరణపై సర్కారు ఆరా!

ఉద్యోగ సంఘాల జేఏసీ అల్టిమేటం జారీచేయడం, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించడంతో కాంగ్రెస్ సర్కారులో వణుకుపుట్టింది. దీంతో ఉద్యోగ సంఘాల నేతల భవిష్యత్తు కార్యాచరణపై ఆరా తీస్తున్నది. ఇంటెలిజెన్స్ వర్గాలు ఉద్యోగ సంఘాల నేతలపై నిఘా పెట్టాయి. నేతల కదలికలను పసిగట్టేపనిలో పడ్డాయి. పైగా భవిష్యత్తు కార్యాచరణ ఎలా ఉండబోతున్నదో చెప్పాలంటూ నేతలకు ఫోన్లు చేసి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి.

పెన్షన్ భిక్ష కాదు.. మా హక్కు!

సీపీఎస్‌ను రద్దుచేయాల్సిందే • ఫుల్ పెన్షన్ ఇవ్వాల్సిందే • అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య డిమాండ్

నాంపల్లిలోని టీఎన్‌జీవో భవన్‌లో మాట్లాడుతున్న ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ అధ్యక్షుడు సుభాష్ లాంబ

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ) : ఉద్యోగుల పెన్షన్ సర్కారు ఇచ్చే భిక్షకాదని, తమ హక్కు అని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ అధ్యక్షుడు సుభాష్ లాంబ స్పష్టంచేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశాలు మంగళవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సుభాష్ లాంబ మాట్లాడుతూ బేసిక్ పేలో 50శాతం పెన్షన్ ఇచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, పూర్తి పెన్షన్ ఇవ్వాల్సిందేనని చెప్పారు. ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితి 10లక్షలకు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ రద్దుచేసి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏకీకృత సర్వీస్‌రూల్స్ రూపొందించాలని, ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ సర్కారు విధానాలపై చర్చ..

తెలంగాణలో ఉద్యోగుల సంక్షేమానికి కేసీఆర్ సర్కారు అవలంబించిన విధానాలపై సమావేశంలో చర్చ జరిగినట్టు తెలిసింది. కరోనా కాలంలో పెండింగ్‌లోని 18 నెలల డీఏ బకాయిలను కేసీఆర్ ప్రభుత్వం చెల్లించింది. జాతీయంగా తెలంగాణతో పాటు కేరళ రాష్ట్రాలు మాత్రమే ఉద్యోగులకు కరువుభత్యం చెల్లించాయి. మిగతా రాష్ట్రాలు కరోనాను సాకుగా చూపి డీఏలు చెల్లించలేదు. ఇదే విషయాన్ని ఈ సమావేశాల్లో జాతీయ నేతలు ప్రస్తావించినట్టు సమాచారం. ఇక కేంద్రం ఏటా పదేండ్లకోసారి పీఆర్సీ కమిషన్‌ను నియమించి వేతన సవరణ చేస్తున్నది. తెలంగాణ మాత్రమే ప్రతి ఐదేండ్లకోసారి పీఆర్సీ కమిషన్ వేసి వేతన సవరణ చేస్తున్నది. తెలంగాణ తరహా కేంద్ర ప్రభుత్వం, మిగతా రాష్ట్రాలు కూడా పీఆర్సీ కమిషన్ వేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిసింది. ఏఐఎస్‌జీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి ఏ శ్రీకుమార్, 28 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ఎం హుస్సేని (ముజీబ్), అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, కే లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, హరి, అశోక్ తదితరులు హాజరయ్యారు. కాగా మంగళవారం ప్రారంభమైన సమావేశాలు, బుధవారం ముగియనున్నాయి.

విద్యుత్తు పదోన్నతులపై సమీక్షించాలి: ఆర్ కృష్ణయ్య

ఖైరతాబాద్, ఆగస్టు 13: విద్యుత్తు సంస్థల్లో 2014 తర్వాత కల్పించిన అన్ని పదోన్నతులను ప్రభుత్వం సమీక్షించి బీసీ, ఓసీ ఉద్యోగులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కోరారు. తెలంగాణ విద్యుత్తు బీసీ, ఓసీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎస్ సంస్థల్లో పదోన్నతులను నిలిపివేశారని, ఇందులో బీసీ, ఓసీ ఉద్యోగులే ఎక్కువగా నష్టపోయారని వాపోయారు. జేఏసీ చైర్మన్ కే కుమారస్వామి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 4న విద్యుత్ సౌధ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ కో చైర్మన్ ఆర్ సుధాకర్‌రెడ్డి, కన్వీనర్ వెంకన్నగౌడ్, కో కన్వీనర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.

భారత ప్రభుత్వము, కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ
ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం
తెలంగాణ సర్కిల్, కవాడీగూడ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కాంపౌండ్, భోలక్‌పూర్ హైదరాబాద్-500080

పత్రికా ప్రకటన

టెలికంశాఖ, తెలంగాణ సర్కిల్ వారి '2వ త్రైమాసిక పింఛను అదాలత్ 2024-25'

టెలికంశాఖ, తెలంగాణ సర్కిల్ వారి 2వ త్రైమాసిక పింఛను అదాలత్ 2024-25 ది. 27-09- 2024 (శుక్రవారం) ఉ.11.00 నుండి 13.00 O/o GM, BSNL మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం నందు నిర్వహించబడును. కావున, టెలికాం శాఖ మరియు బి.ఎస్.ఎన్.ఎల్ పింఛను దారులు తమ పించను మరియు తత్సంబంధిత సమస్యలను లిఖితపూర్వకముగా ది. 06-09-2024 (శుక్రవారం) లోపు చేరేలా 'అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్), ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం, తెలంగాణ సర్కిల్, DoT, కవాడీగూడ, హైదరాబాద్-500080'కు లేదా ఈ-మెయిల్ ద్వారా aopen.ts-dot@gov.in నకు పంపించవలెను. ఆ తరువాత అందిన అర్జీలను పింఛను అదాలత్ ముందు ఉంచబడవు. కేవలం పింఛనుదారులు నుండి వచ్చే అర్జీలను మాత్రమే అదాలత్ నకు స్వీకరించబడును.

పోస్ట్/ కొరియర్ ద్వారా అర్జీలను పంపించే పించనుదారులు తమ అర్జీల కవరు మీద '2వ త్రైమాసిక పింఛను అదాలత్ 2024-25' మరియు సంప్రదించవలసిన ఫోన్ నంబరును విధిగా వ్రాయవలెను. ఈ-మెయిల్ ద్వారా అర్జీలను పంపేవారు ఈ-మెయిల్ సబ్జెక్ట్ లో '2వ త్రైమాసిక పింఛను అదాలత్ 2024-25' అని వ్రాయవలెను.

సం/-
అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్),
ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం,
తెలంగాణ సర్కిల్, కవాడీగూడ, హైదరాబాద్-500080

తేదీ: 13.08.2024

నిమ్స్‌మేకు 3స్టార్ రేటింగ్

హైదరాబాద్, ఆగస్టు 13(నమస్తే తెలంగాణ): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంఎస్ఎంఈ(నిమ్స్‌మే) కృషికి గుర్తింపుగా కెపాసిటీ బిల్డింగ్ కమిషన్(సీబీసీ) ఆ సంస్థను 3స్టార్ రేటింగ్‌తో సత్కరించింది. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సీఎస్‌టీఐ సదస్సు సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్‌కు 3స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

పంచాయతీలకు 220 కోట్లు విడుదల

- ఫలించిన బీఆర్ఎస్ ఒత్తిడి

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): గ్రామ పంచాయతీలకు నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఒత్తిడి ఫలించింది. పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.220 కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంలేదని బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో, అసెంబ్లీ బయట ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అన్ని వైపుల నుంచి ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. కొద్ది మొత్తంలో నిధులు విడుదల చేసిందని, పాత బకాయిలకు కూడా సరిపోవని పంచాయతీ కార్యదర్శులు చెప్తున్నారు. పెద్ద మొత్తంలో విడుదల చేస్తే అవసరాలు తీరేవని అంటున్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్ముకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/అఫరెన్స్ సం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73274724	జెట్టి గంగాధర్	14-10-21	70000	0021-లక్డికాపుల్-హైదరాబాద్	23-08-2024 3.30 PM
2	73716755	మందుల మురళి	19-09-22	51000	0045-చందా నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
3	74041162	అశోక్ కుమార్ బి	07-03-23	432000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
4	75173029	నీరజాక్షులు సంగీతం	19-04-24	231000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
5	73944962	ఉమకిరణ్ తాటికొండ	20-01-23	111500	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
6	74471645	పి హరిత	21-08-23	214000	0126-కాప్రా-సైనికపురి	23-08-2024 3.30 PM
7	74217147	అర్షియా సుల్తానా	22-05-23	815000	0218-బిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
8	75009879	సయ్యద్ నజీబ్ అలీ	13-02-24	88000	0365-మెహదీపట్నం-హైదరాబాద్	22-08-2024 3.30 PM
9	74167520	ఆరూరి విక్రమ్	04-05-23	41000	0375-హన్మకొండ -వరంగల్	22-08-2024 3.30 PM
10	73715443	నీసానం మరియమ్మ	17-09-22	25000	0512-రాజ్ భవన్ రోడ్ -హైదరాబాద్	22-08-2024 3.30 PM
11	75054177	నాట్కర్ వెంకటేష్	29-02-24	101000	0642-S R నగర్-హైదరాబాద్	23-08-2024 3.30 PM
12	75148907	తమ్ము శ్రీకాంత్	10-04-24	16000	0642-S R నగర్-హైదరాబాద్	23-08-2024 3.30 PM
13	74180432	వరధరాజన్ శాంతికుమార్ స్నేహలత	09-05-23	334000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
14	73698391	బద్దె నాగ వీరకుమార్	07-09-22	92000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
15	73062637	రమేష్ బాబు దర్శి	03-06-21	66000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
16	73994532	సాగినేల వినయ్ కుమార్	14-02-23	52000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
17	73058670	కుర్రా శ్రీనివాసరావు	01-06-21	44000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
18	73697342	బద్దె నాగ వీరకుమార్	07-09-22	41000	0700-బాలానగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
19	74232727	ఇస్లావత్ రాజు	29-05-23	145000	0743-మంచిర్యాల	22-08-2024 3.30 PM
20	74303571	రంజిత్ తోకల	20-06-23	92000	0743-మంచిర్యాల	22-08-2024 3.30 PM
21	74831585	కందుల సురేష్	11-01-24	36000	0743-మంచిర్యాల	22-08-2024 3.30 PM
22	74514722	మదారపు కమలాకర్ రావు	06-09-23	520000	0811-రామచంద్రపురం-హైదరాబాద్	22-08-2024 3.30 PM
23	74231402	మహేశ్ ఓమనకుట్టన్	26-05-23	25000	0982-నిజామాబాద్	22-08-2024 3.30 PM
24	73617640	షేక్ మున్వర్ బాషా	18-07-22	108000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	23-08-2024 3.30 PM
25	74659694	చదలవాడ సుబ్బారావు	06-11-23	63000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	23-08-2024 3.30 PM
26	73058802	మాదా వెంకటనల్సింహ రెడ్డి	01-06-21	35000	1041-కుతుబుల్లాపూర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
27	74579514	ఉపాధ్యాయ మయూర్	04-10-23	77000	1043-వనస్థలిపురం-ఎల్ బి నగర్	22-08-2024 3.30 PM
28	73057037	ఆనంద్ కృష్ణరావు మయనంవార్	31-05-21	110000	1378-బోయినపల్లి-హైదరాబాద్	22-08-2024 3.30 PM
29	74503602	అంగాడి రామ కృష్ణ	04-09-23	111000	1554-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	27-08-2024 3.30 PM
30	74661165	మహమ్మద్ నుమాన్ ఫరూక్	06-11-23	105000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	27-08-2024 3.30 PM
31	74089105	పిట్ల ధశరత్	29-03-23	131000	1640-మేడ్చల్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
32	73030258	జి పద్మ గౌడ్	05-05-21	157000	1990-హయత్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
33	74401570	నల్లాల సతీష్	25-07-23	36000	1990-హయత్‌నగర్-హైదరాబాద్	22-08-2024 3.30 PM
34	74805096	జక్కుల మహేష్	03-01-24	214000	1995-బంజారా హిల్స్, రోడ్ నెం 12-హైదరాబాద్	22-08-2024 3.30 PM
35	75263331	దేవరపాలి ఆల్ఫ్రెడ్ సోహ	22-05-24	385200	1998-విజయ్ నగర్ కాలనీ - హైదరాబాద్	22-08-2024 3.30 PM
36